Prepp
Your Personal Exams Guide

SET-4

Series GBM

Code No. 50

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- Please check that this question paper contains **6** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **12** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

తెలుగు తెలంగాణ

TELUGU TELANGANA

సమయం : 3 గంటలు — *మొత్తం మార్కులు : 100*

Time allowed : 3 hours — *Maximum Marks : 100*

విభాగం – ఎ

1. (అ) ఈ కింది వానిలో **ఒక** దానికి గణ విభజన చేసి పద్య లక్షణాలతో సమన్వయం చేయండి. *1×5=5*

(i) అజినాషాఢధరుండు ప్రౌఢతర భాషాతి ప్రగల్భుండు నీ

(ii) పసుల వన్నె వేరు పాలేకవర్ణమౌ
పుష్పజాతి వేరు పూజ ఒకటి

(ఆ) క్రింది వానిలో **రెండింటికి** అలంకారాలను గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి : *2×5=10*

(i) రాజు కువలయానందకరుడు

(ii) సిళ్ళు చూపిన కోపించు మదగజం వలె అర్జునుడు రోషించెను.

(iii) శ్రీకృష్ణుడు గురువు చేతిలో దెబ్బలు తిన్నాడు. ఎంతటి దేవునకైననూ గురుశిక్షలు తప్పవు కదా !

2. ఈ కింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగు లోనికి అనువదించండి : *1×7=7*

The job of a woman today is to restore emotional security in this insecure world. She helps in keeping the family, society and life together. She has developed the art of human relationships and has made a notable contribution in the development of human behaviour. She must help in the development of new moral standards of the modern times. With the march of time, the role of wife and mother has become more exciting. She is no longer a mere housewife. She is an economist, nutrition expert, sociologist and educator. Her greatest honour lies in just being a woman. Women may work at home or at a job, they must bear in mind that their merit lies in developing warm and charitable human relationships.

విభాగం – బి

3. కింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి : *5×2=10*

ఏదేశ నాగరికత ఆయినా సంస్కృతి ఆయినా ఆదేశ సాహిత్యాన్ని చూసి చెప్పవచ్చు అనేది అక్షర సత్యం. సాహిత్యానికి ప్రజలపై సూటి ప్రభావం లేకపోయినా దాని పరోక్ష ప్రభావం ఇంతింత అనరానిది. సాహిత్యం విరివిగా

ప్రచురింపబడుతోందా ? ప్రజలు చదువుతున్నారా ? అనేదాన్ని బట్టి, ఏ సాహిత్యం చదువుతున్నారు అనేదాన్ని బట్టి ఆ ప్రజల ఆలోచనా రీతిని అంచనా వేయవచ్చు. అందువల్లనే ఒక రచయిత "నీ వ్యక్తిగత గ్రంథాలయాన్ని చూపించు నీవు ఎటువంటి వాడవో నేను చెబుతాను" అని అంటాడు. నేటి తరంలో గ్రంథ పఠనం నానాటికీ తగ్గిపోతున్నది. దీనికి గల కారణాలలో మొదటిది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏదో ఒక భాషపై ఆసక్తి, పట్టు చెప్పుకోదగ్గ స్థాయిలో కలిగించలేకపోతున్నారు. విద్యార్థి 5, 6 తరగతులకు వచ్చేసరికి బాలకథా సాహిత్యం, 7, 8 తరగతుల్లో బాలల నవలలు, సాహస నవలలు, 9, 10 తరగతుల్లో అనువాదాలు జీవిత చరిత్రలు, మూలగ్రంథాలు చదవగలిగే స్థాయికి విద్యార్థులు ఎదిగేలా విద్యాప్రణాళిక ఉండాలి. అలా లేని పక్షంలో గ్రంథ పఠనానికి, సాహిత్య అభిలాషకు బీజాలు పడవు. నేటి విద్యాబోధనా పద్ధతి అసహజంగా ఉంది. ఇంగ్లీషు భాషా మాధ్యమం చాపకింద నీరులా ప్రాథమిక స్థాయి నుండి వ్యాపిస్తున్నది. దానితో మాతృభాష చతికిలపడుతున్నది. పరాయి భాష కనుక ఆంగ్ల భాషపై విద్యార్థికి ఎన్నేళ్ళు చదివినా పట్టు ఉండడం లేదు. పై పెచ్చు బాహ్య ప్రపంచంలో దాని వినికిడి లేదు.

ఇక పుస్తక పఠనం తగ్గిపోవడానికి మరో కారణం దూరదర్శన్. వందలాది చానళ్ళు. విద్యార్థి చూచేది తక్కువ, చానళ్ళు మార్చేది ఎక్కువ. రెండు గంటల సినిమా చూడ్డానికి ప్రకటనలతో ఆధమం నాలుగు గంటలు వృథా. దీనితో కళ్ళతోపాటు మెదడు ఆలిసిపోయి మొద్దుబారిపోతున్నవి. ఊహాశక్తి, సృజనాశక్తి నశించిపోతున్నాయి. చదివి అవగాహన చేసుకునే సామర్థ్యం దిగజారిపోతున్నది.

గ్రంథ పఠనం పై ఆసక్తి సన్నగిల్లటానికి మరో కారణం గ్రంథ ముద్రాపకుల కొరత. రచయితలకు కవులకు కొంత ధనం ఇచ్చి వారు రచించిన గ్రంథాలు ముద్రించి దుకాణాలలో వాటిని అమ్మి ఖర్చు పెట్టిన సొమ్ము రాబట్టుకునేసరికి ముద్రాపకులకు చుక్కలు కన్పిస్తున్నాయి.

పుస్తకాలు చదివే శక్తి లేకపోవటం, ఆసక్తి లేకపోవటం, తీరిక చేసుకోలేకపోవటం, సమయాన్ని ప్రణాళికా బద్ధంగా గడపలేకపోవటం, ఏది ఉపయోగకరమో, ఏది వ్యర్థమో నిర్ణయించుకోలేని అశక్తత పుస్తక పఠనం తగ్గడానికి మరికొన్ని కారణాలు.

ప్రశ్నలు:

(i) విద్యాప్రణాళిక లక్ష్యం ఎలా ఉండాలి ?

(ii) పరాయి భాష పట్టుబడకపోవడానికి కారణం ఏమిటి ?

(iii) దూరదర్శన్ ద్వారా కలిగే నష్టమేమి ?

(iv) పుస్తక పఠనం తగ్గడానికి గల కారణాలేవి ?

(v) చుక్కలు కన్పిస్తున్నాయి అంటే అర్థమేమి ?

విభాగం – సి

4. ఈ కింది వానిలో ఏదైనా **ఒక** విషయాన్ని గురించి రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి : *1×10=10*

(i) పట్టణవలసలు – కారణాలు – పరిష్కారమార్గాలు

(ii) నల్లధనం (Black Money)

(iii) నదీజలాల సమస్య

(iv) మన ఆరోగ్య వ్యవస్థ

విభాగం – డి

5. కింది వానిలో **ఒక** దానికి అర్థ సందర్భాల్ని రాయండి : *1×4=4*

(i) నాకు సహజ మరణం వచ్చేవరకు బ్రతికే అర్హతలేదా ?

(ii) ఈ రెండు వస్తువుల వల్ల రాజుగారికి ఎక్కువగా రెవిన్యూ వచ్చుచుండును.

6. కింది వానిలో **రెండింటికి** సమాధానాలు రాయండి : *2×5=10*

(i) అంరు కడిగిన ఎద్దుకు యజమాని తండ్రికి గల స్నేహం వివరించండి.

(ii) చిత్రకారునిగా, కళా విమర్శకునిగా బాపిరాజు ప్రత్యేకతను తెల్పండి.

(iii) ది గ్రేట్ డిక్టేటర్ చిత్ర నిర్మాణంలో చార్లీ చాప్లిన్ పడిన ఇబ్బందుల్ని విశదపరబండి.

7. కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

(i) 'పైపంట' నాటికలో రైతు ఆర్థిక పరిస్థితిని విశ్లేషించండి.

(ii) 'ఎక్కడి గొంగళి అక్కడనే' నాటికలో అవినీతి నిర్మూల్నకు కొత్త ఆఫీసరు ఎన్నుకున్న మార్గాన్ని వివరించండి.

8. కింది వానిలో **ఒక** పద్యాన్ని పరిచయం చేసి అన్వయ క్రమంలో ప్రతి పదానికి అర్థం రాసి తాత్పర్యాలను పేర్కొనండి : *1×8=8*

(i) తడవేలోరి పుళిందరాజ ! చను మధ్యాహ్నంబు డాయంగన
యొ్యడు నీవేళ శివార్చనంబునకుమాకేకాంతమై యుండగా
బడు నీవుం గడు డస్సినాడ వటవీ పంక్తి ప్రచారంబులన్
విడు కోపంబిదె శాంతి గైకొనుము వాగ్వివాదమింతేటికిన్

(ii) హరి వెకలించి తెచ్చి విహగాధిపువై నిడియె న్ముదంబునన్
స్మరహరమౌళిచంద్ర సహజాతము బంధురగంధలుబ్ధ ష
ట్చరణ పరీతమున సతత సత్ఫల పోషిత దేవజాతమున్
తరుణ పలాళ పుష్ప సముదాయ సమేతము పారిజాతమున్

9. కింది వానిలో **ఒక** దానికి అర్థ సందర్భాల్ని రాయండి : *1×4=4*

(i) పూలజల్లు పడుతుంది కాని భోరున వర్షం కురవదు.

(ii) గుంపు తరలే వంపులోకి కూరుచున్నవు గుండుమీద.

10. కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

(i) బాలజీతగాని జీవనాన్ని కవి ఏవిధంగా వర్ణించాడు ?

(ii) సత్యభామ అలుకను శ్రీకృష్ణుడు ఎలా తొలగించాడు ?

11. కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

(i) శతక లక్షణాల్ని తెల్పి శతక వాఙ్మయ విశిష్టతను వివరించండి.

(ii) నవల స్వరూప స్వభావాల్ని తెల్పి, నవల స్థానాన్ని, సామాజిక ప్రయోజనాన్ని విశదపరచండి.

12. కింది వానిలో **రెండింటికి** జవాబివ్వండి : *2×4=8*

(i) ధూర్జటి భక్తి తత్వాన్ని వివరించండి.

(ii) విశ్వనాథవారి సాహిత్యాన్ని పరిచయం చేయండి.

(iii) తెనాలి రామకృష్ణ కవి రచనాశైలిని పేర్కొనండి.

Prepp Your Personal Exam Guide